# పాఠం 13



## ఒక్క బోధనాంశం

***యేసు బాగుచేస్తాడు***

యేసు బాగుచేస్తాడు

## బైబిలు కథ

***యేసు బాగుచేస్తాడు అని బోధించే కథను ఉపయోగించండి***

**శుభవార్త కథాపుస్తకం ఆరు.** 2-15 పేజీలు. *యేసు బాగుచేస్తాడు.*

పిల్లలతో కథని నాటకంగా ప్రదర్శించండి. మనమంతా కలిసి 'యేసు బాగుచేస్తాడు' అనే నాటకాన్ని ప్రదర్శించబోతున్నాం అని పిల్లలకు వివరించండి.

పిల్లలకు *శుభవార్త కథాపుస్తకం ఆరు*లోని చిత్రాలను చూపిస్తూ, వారికోసం 2-15 పేజీలలోని కథను చదవండి.

పిల్లల్ని కథను గురించిన ప్రశ్నలు అడగండి. ఒక పిల్లవాడు తప్పు జవాబును ఇస్తే, మంచిగా ప్రయత్నించావు, అయితే ఆ జవాబుకోసం కాదు నేను చూస్తున్నది అని ప్రోత్సహించండి. ఒక పిల్లవాడు సరైన జవాబును ఇస్తే, ఔను బాగా చెప్పావు! అని చెప్పండి. ఒక పిల్లవాడు సరైన జవాబు చెప్పేవరకూ మీరు అదే ప్రశ్నను అడుగుతూ ఉండండి.

మీరు అడగదగిన కొన్ని ప్రశ్నలు ఇక్కడ ఉన్నాయి.

**సహాయం కోసం యాయీరు ఎవరి దగ్గరకు పరుగెత్తాడు?** యేసు.

**'ఆమెను ముట్టు, ఆమెకు బాగవుతుంది' అని యాయీరు ఎవరితో చెప్పాడు?** యేసుతో.

**'ఆమెను ముట్టు, ఆమె బతుకుతుంది' అని యాయీరు ఎవరితో చెప్పాడు?** యేసుతో.


**'యేసును ఒక్కసారి ముట్టగానే, నేను బాగయ్యాను!' అని ఎవరు చెప్పారు?** స్త్రీ.


**అనారోగ్యంగా ఉండి, ఇప్పుడు చనిపోయి ఉన్న ఆ చిన్న అమ్మాయితో యేసు ఏమి చెప్పాడు?**
చిన్న అమ్మాయీ, లే! అని చెప్పాడు.

**చనిపోయి ఉన్న ఆ చిన్నఅమ్మాయితో యేసు మాట్లాడిన తరువాత ఏమి జరిగింది?**
ఆ చిన్న అమ్మాయి బతికింది!

**చీకటిని తీసివేయగల శక్తి ఎవరికి ఉంది?** యేసుకు.

# పాఠం 13





## అభినయ పాట

***యేసు బాగుచేస్తాడు అని బోధించే అభినయ పాటను ఉపయోగించండి***

యేసు నన్ను ప్రేమించున్ - అఅఆ - హల్లెలూయ (x4)

యేసు నన్ను క్షమించున్ - అఅఆ - హల్లెలూయ (x4)

యేసు నన్ను స్వస్థపరచున్ - అఅఆ - హల్లెలూయ (x4)

యేసు నా ప్రియ మిత్రుండు - అఅఆ - హల్లెలూయ (x4)

యేసున్ నేను ప్రేమింతున్ - అఅఆ - హల్లెలూయ (x4)

## లక్ష్యపాఠం

***'యేసు బాగుచేస్తాడు' అని బోధించే ఒక లక్ష్యపాఠాన్ని ఉపయోగించండి***

ఒక పిల్లవాడిని మీకు సహాయంగా ఉండమనండి. ఆ పిల్లవాడిని ముందుకు వచ్చి, అతని వీపు మీవైపు ఉంచి, ఇతర పిల్లలను చూస్తూ, మీ ముందు నిలబడమని చెప్పండి. మీరు (ఉపాధ్యాయుడు) అతన్ని పట్టుకొనేలా ఆ పిల్లవాడిని వెనక్కి పడిపోమనండి.

ఆ పిల్లవాడిని పట్టుకొన్న తర్వాత, ఆ పిల్లవాడికి తెలుసు, మీ మీద నమ్మకం కలిగి ఉన్నాడని వివరించండి. ఇది కథలోని స్త్రీ, యాయీరు వంటిది. వారిద్దరికీ తెలిసే వారు యేసు మీద నమ్మకముంచారు. యేసు బాగుచేస్తాడు అని వారిద్దరికీ తెలిసే, ఆయన్ని నమ్మారు.

యేసు బాగుచేస్తాడు

**సాక్ష్యమివ్వండి:** సృష్టికర్తయైన దేవుడు ఏ విధంగా మిమ్మల్ని బాగుచేశాడో పిల్లలకు చూపించి, వారితో పంచుకోండి. లేదా మీకు తెలిసిన ఎవరికైనా వారి శరీరంలోనో లేదా మనస్సులోనో అనారోగ్యంగాఉండి, ఇప్పుడు బాగయి ఉంటే వారిని గురించి తెలియజేయండి. వారిని వచ్చి, సృష్టికర్తయైన దేవుడు వారిని ఎలా బాగుచేశాడో పిల్లలతో పంచుకోమనండి.

# పాఠం 13

## బైబిలు కంఠస్థ వాక్యం ఆట

***యేసు బాగుచేస్తాడు అని బోధించే బైబిలు వాక్యాన్ని ఉపయోగించండి***

**లూకా 6:19** *'ఆయన (యేసు) నుండి శక్తి ప్రవహించి అందరికి నయం చేస్తూవుండటం వల్ల అందరూ ఆయన్ని తాకటానికి ప్రయత్నించారు.'*

యేసు బాగుచేస్తాడు

**పదాలు లేని పోటీ**

పిల్లల్ని రెండు జట్టులుగా చేయండి. మొదటి జట్టును వారి నాయకుడ్ని ఎంపిక చేసుకోమని చెప్పండి. మొదటి జట్టు నాయకుడు ముందుకు వస్తాడు. ఆ మొదటి జట్టు నాయకుడికి బైబిలు కంఠస్థ వాక్యంలోని మొదటి భాగాన్ని 'ఆయననుండి శక్తి ప్రవహించి అందరికి నయం చేస్తూవుండటం వల్ల' చెప్పండి. ఇతర పిల్లలెవ్వరినీ విననివ్వకండి. బైబిలు కంఠస్థ వాక్యాన్ని మొదటి జట్టు నాయకుడిని నటించమనండి (మాట్లాడకుండా). మొదటి జట్టులోని పిల్లలని ప్రయత్నించి ఆ వాక్యాన్ని ఊహించమనండి.

కొద్దిసేపటి తర్వాత మొదటి జట్టు ఆ వాక్యాన్ని ఊహించలేకపోతే, రెండవ జట్టు పిల్లల్ని ప్రయత్నించి ఊహించమనండి. కొద్దిసేపటి తర్వాత రెండవ జట్టు ఆ వాక్యాన్ని ఊహించలేకపోతే, పిల్లలు ఊహించటానికి సహాయకరంగా ఏవైనా సూచనలు ఇవ్వండి.

మీరు పిల్లలకు ఆ వాక్యం చెప్పిన తర్వాత, లేదా వారు సరిగా ఊహించిన తర్వాత, రెండవ జట్టు నాయకుడు ముందుకు వస్తాడు. ఆ రెండవ జట్టు నాయకుడికి బైబిలు కంఠస్థ వాక్యంలోని రెండవ భాగాన్ని, 'అందరూ ఆయన్ని తాకటానికి ప్రయత్నించారు.' చెప్పండి. ఇతర పిల్లల్ని విననివ్వకండి. రెండవ జట్టు నాయకుడ్ని ఆ బైబిలు కంఠస్థ వాక్యాన్ని నటించమనండి (మాట్లాడకుండా). రెండవ జట్టు పిల్లల్ని ప్రయత్నించి ఆ వాక్యాన్ని ఊహించమని చెప్పండి.

కొద్ది సేపటి తర్వాత రెండవ జట్టు పిల్లలు ఆ వాక్యాన్ని ఊహించలేకపోతే, మొదటి జట్టు పిల్లల్ని ప్రయత్నించి ఊహించమనండి. కొద్దిసేపటి తర్వాత మొదటి జట్టు పిల్లలు ఊహించలేకపోతే, పిల్లలు ఊహించటానికి సహాయకరంగా ఏవైనా సూచనలు చెప్పండి.

మీరు పిల్లలకు ఆ వాక్యం చెప్పిన తర్వాత, లేదా వారు సరిగా ఊహించిన తర్వాత, పిల్లలకు బైబిలు కంఠస్థ వాక్యంలోని ఆఖరి భాగాన్ని 'యేసు వారందరినీ బాగుచేశాడు.' చెప్పండి.

పిల్లల్ని బైబిలు కంఠస్థ వాక్యం అంతా చెప్పమని అడగండి.

## వాస్తవిక అన్వయింపు


***యేసు బాగుచేస్తాడు అని తెలియజేప్పే వాస్తవిక అన్వయింపును ఉపయోగించండి***

**పిల్లల్లో ఎవరైనా జబ్బుగా ఉన్నారేమో అడిగి, వారిని యేసు బాగుచేయాలని కోరుకుంటున్నారేమో కనుక్కోండి.**

పిల్లల్లో జబ్బుగా ఉన్నవారు వారిని యేసు నయం చేయాలని కోరుకుంటున్నారేమో, వారికోసం ప్రార్థించమంటారేమో కనుక్కోండి. మీరు, పిల్లలు ఎలా ప్రార్థించాలో పరిశుద్ధాత్మను నడిపించనిస్తూ, పిల్లలను జబ్బుగా ఉన్న ప్రతి ఒక్కరికోసం ప్రార్థించమని చెప్పండి.

**ప్రార్థన:** స్తుతి, కృతజ్ఞతలతో యేసు నామంలో ప్రార్థన చేసి ముగించండి.

# పాఠం 14





## ఒక్క బోధనాంశం

***యేసు మిమ్మల్ని స్వతంత్రులను చేస్తాడు!***


యేసు మిమ్మల్ని స్వతంత్రులను చేస్తాడు!

## బైబిలు కథ

***యేసు మిమ్మల్ని స్వతంత్రులను చేస్తాడు అని బోధించే కథను ఉపయోగించండి!***

**శుభవార్త కథాపుస్తకం ఆరు.** 16-21 పేజీలు. *నేను స్వతంత్రుణ్ణి.*

**ఉపకరణాలు:** చిత్రాన్ని గీయటానికి నల్లబల్ల, సుద్దముక్క, లేదా చిత్రాన్ని గీయటానికి మన్ను, కర్రపుల్ల, లేదా చిత్రాన్ని గీయటానికి కాగితం, పెన్సిలు. పిల్లలకు ఒక గట్టి అట్ట లేదా గట్టి కాగితం, పెన్సిలు, తుడిచే రబ్బరు అవసరం.




చిత్రిస్తూ కథను చెప్పండి. ప్రతి పేజీ చదివిన తర్వాత, పిల్లల్ని ఒక ప్రశ్న అడగండి.

1, 2, 3 కథను ప్రారంభించండి...


ఇంకొక రోజు, ఇంకొకప్పుడు, ఇంకొక స్థలం. యేసు, ఆయన అనుచరులు ఒక నదిగుండా వెళ్లటం నేను చూస్తున్నాను. ఆ నది దగ్గర పందులు నిలబడి ఉండటం నేను చూస్తున్నాను.



ఒకతను అక్కడ ఉండటం నేను చూస్తున్నాను. ఆ మనుష్యునిలో అనేక చెడ్డ ఆత్మలు ఉన్నాయి. ఆ మనుష్యునిలో ఉన్న అనేక చెడ్డ ఆత్మలతో యేసు ఇలా అనటం నేను వింటున్నాను, 'ఈ మనుష్యునిలోనుండి బయటకు వచ్చి, ఆ నది దగ్గర నిలబడి ఉన్న పందులలోకి వెళ్లండి.' ఆ మనుష్యునిలోనుండి అనేక చెడ్డ ఆత్మలు బయటకు వచ్చి, ఆ నది దగ్గర నిలబడి ఉన్న పందులలోకి వెళ్లటం నేను చూస్తున్నాను. పందులు నదిలోకి పరుగెత్తటం నేను చూస్తున్నాను. పందులు చనిపోయాయి. ఆ మనుష్యుడు యేసుకు పాడటం నేను వింటున్నాను. యేసు ఆ మనుష్యునితో ఇలా అనటం నేను వింటున్నాను, 'వెళ్లి, సృష్టికర్తయైన దేవుడు నీకు చేసింది ప్రజలందరికి చెప్పు.'




ఆ మనుష్యుడు ప్రజలందరికి ఇలా చెప్పటం నేను వింటున్నాను, 'యేసు చెడ్డ ఆత్మలను నాలోనుండి బయటకు రమ్మని చెప్పాడు. చెడ్డ ఆత్మలు నాలోనుండి బయటకు వచ్చేశాయి. యేసు నన్ను స్వతంత్రునిగా చేశాడు.'




యేసు లోకానికి వెలుగు. చీకటిని తీసివేయగల శక్తి యేసుకు మాత్రమే ఉంది.


సృష్టికర్తయైన దేవుడు ఇక్కడ ఉన్నాడు!



**కథను చిత్రించమని పిల్లల్ని అడగండి.**

# పాఠం 14





## అభినయ పాట

***యేసు మిమ్మల్ని స్వతంత్రులను చేస్తాడు అని బోధించే అభినయ పాటను ఉపయోగించండి***

యేసు ప్రభువు నామంలో, యేసు ప్రభువు నామంలో
ఉందండి మనకు జయం! హల్లెలూయ!

యేసు ప్రభువు నామంలో, యేసు ప్రభువు నామంలో
సాతాను పారిపోవాలి! హల్లెలూయ!

యేసు ప్రభుని అద్భుత నామంలో
ఉందండి మనకు జయం!

## లక్ష్యపాఠం

***యేసు మిమ్మల్ని స్వతంత్రులను చేస్తాడు అని బోధించే లక్ష్య పాఠాన్ని ఉపయోగించండి!***

**ఉపకరణాలు:** దారం, కళ్లగంత.

ఇద్దరు పిల్లల్ని మీకు సహాయకులుగా ఉండమని అడగండి. ఒక పిల్లవాడు యేసులాగా నటించబోతున్నాడు (ఆ పిల్లవాడివైపు చూపించండి), మరొక పిల్లవాడు (ఆ పిల్లవాడివైపు చూపించండి) తనలో అనేక చెడ్డ ఆత్మలు ఉన్న మనుష్యునిలా నటించబోతున్నాడు అని  వివరించండి.

యేసు
మిమ్మల్ని
స్వతంత్రులను
చేస్తాడు!

అనేక చెడ్డ ఆత్మలు ఉన్నట్లు నటిస్తున్న పిల్లవాణ్ణి బంధించి, కళ్లకు గంత కట్టండి. చెడ్డ ఆత్మలు ఎవరిలోనైనా ఉంటే ఎలాగుంటుందంటే, ఇలా ఉంటుంది,  వారు బోనులో చిక్కుకొని, చీకటిలో తప్పిపోయినవారు అని వివరించండి.

యేసులాగా నటిస్తున్న పిల్లవాడిని అనేక చెడ్డ ఆత్మలు ఉన్నవానిగా నటిస్తున్న పిల్లవానికి కట్టివున్న కళ్లగంతను తీసివేసి, అతన్ని బంధించిన తాడును విప్పివేయమని చెప్పండి.

యేసు ద్వారా స్వేచ్ఛను పొందిన ఆ పిల్లవానిని యేసుకు కృతజ్ఞతలు తెలుపుతూ, గొప్ప సంతోషంతో పైకి, కిందికి గంతులు వేయమనండి.


యేసు ప్రజలను స్వతంత్రుల్ని చేస్తే, అది ఇలా ఉంటుంది అని పిల్లలకు వివరించండి. యేసు లోకానికి వెలుగు. యేసుకు మాత్రమే చీకటిని తీసివేయగల శక్తి ఉంది.

# పాఠం 14

## బైబిలు కంఠస్థ వాక్యం ఆట




***యేసు మిమ్మల్ని స్వతంత్రులను చేస్తాడు అని బోధించే బైబిలు వాక్యాన్ని ఉపయోగించండి.***



**యోహాను 8:36** *'కుమారుడు (యేసు) స్వేచ్ఛ కలిగిస్తే మీకు నిజమైన స్వేచ్ఛ కలుగుతుంది.'*

**చిత్రపదకేళి:** ఒక కాగితం ముక్కమీద 'కుమారుడు (యేసు)' అని రాయండి, వేరొక కాగితం ముక్కమీద యేసు సిలువను మోస్తున్న చిత్రాన్ని గీయండి, వేరొక కాగితం ముక్క మీద 'స్వేచ్ఛ కలిగిస్తే' అని రాయండి, వేరొక కాగితం ముక్కమీద కట్టి ఉన్న ఆ ఒక వ్యక్తిని యేసు విడిపించడాన్ని చిత్రించండి, వేరొక కాగితం ముక్కమీద 'మీకు నిజమైన స్వేచ్ఛ కలుగుతుంది' అని రాయండి, వేరొక కాగితం ముక్కమీద స్వేచ్ఛగా ఉన్న వ్యక్తిని చిత్రించండి.



పిల్లలు రాకముందే వేరు వేరు చోట్లలో ఒక్కో ముక్కను దాచి పెట్టండి.

పిల్లలు కనుగొనటానికి ముఖ్యమైన సందేశం ఒకటి మీ వద్ద ఉందని వారికి చెప్పండి. ప్రతిదానిలో ఒక సందేశ భాగాన్ని కలిగి ఉన్న ఆరు వేరు వేరు కాగితపు ముక్కలు ఈ ప్రదేశం (గది, ఇల్లు, సంఘం లేదా గ్రామప్రాంతం)లో దాచబడి ఉన్నాయి.

1, 2, 3 దాచబడి ఉన్న సందేశాన్ని వెదకడం ప్రారంభించండి...

ఆరు కాగితపు ముక్కలను పిల్లలు కనుగొన్న తర్వాత, పిల్లల్ని పదాలను ఆ పదాలకు సరైన చిత్రాలతో జతపర్చమనండి. చదవటం ఎలాగో పిల్లలు ఇంకా నేర్చుకోకపోతే, పిల్లలకు గుర్తుండటానికి చిత్రాలవైపు చూపిస్తూ, ఆ పదాలను వారికి చెప్పండి. పిల్లల్ని పదాలను/ చిత్రాలను సరైన క్రమంలో పెట్టమని చెప్పి, వారికి గుర్తుండేవరకు బైబిలు కంఠస్థ వాక్యాన్ని బిగ్గరగా చెబుతూ పునరుక్తం చేయమనండి.

## వాస్తవిక అన్వయింపు

యేసు మిమ్మల్ని స్వతంత్రులను చేస్తాడు!

***యేసు మిమ్మల్ని స్వతంత్రులను చేస్తాడు అని బోధించే వాస్తవిక అన్వయింపును ఉపయోగించండి!***

యేసు చీకటిని తీసివేసి, అన్ని చెడ్డ విషయాలనుండి మనల్ని స్వతంత్రులను చేస్తాడు. యేసు మన జీవితంలోనుండి చీకటిని తీసివేస్తాడు. మనలను వశపరచుకొని, చిక్కుబడచేసే అన్ని చెడ్డ విషయాలను యేసు తీసివేస్తాడు. యేసు మనల్ని స్వతంత్రులను చేస్తాడు!

**ప్రార్థన:** అన్ని చెడ్డ విషయాలనుండి యేసు వారిని స్వతంత్రులను చేసినందుకు కృతజ్ఞత ప్రార్థన చేయటానికి ఒకరు, లేదా ఇద్దరు పిల్లలు ఇష్టపడతారేమో అడగండి.